నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 11, జులై 2024 పేజీలు: 04





# పేద ప్రజలకు ప్రజాసేవ సంతృప్తినిస్తుంది..

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- ఎస్ఆర్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు బ్యాటరీ వాహనాలు పంపిణీ..
- అనునిత్యం ప్రజా సేవలోనే ఉంటా: శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 10:

మానవసేవే మాధవసేవ అని పెద్దలు చెప్పినట్లుగా ప్రజాసేవ ఎనలేని సంతృప్తిని స్తుందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధ వారం మండలకేంద్రంలో ఎస్ఆర్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు బ్యాటరీ వాహ నాలు పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా కోలాట ఆటపాటలు డప్పు చప్పులతో ఘనంగా మిగతా 2లో..





# ఆకతాయిల వేధింపులు

- మనస్థాపంతో యువతి ఆత్మహత్య
- చికిత్స పొందుతూ మృతి
- మృత్యురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

వివరాలు 02లో..

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు



- పెట్రోల్ బంక్‌కు అడ్డం వస్తున్నాయని భారీ వేప వృక్షాలు నరికివేత
- రుసుం చెల్లిస్తే భారీ వృక్షాలను నరకవచ్చా?

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 10:

తమ సొంత వ్యాపార లావాదేవీల కోసం డబ్బులు ఇస్తే భారీ వృక్షాలనైన నరికి నేలమట్టం చేయొచ్చా? నంటు అచ్చంపేట పట్టణ ప్రజలు చర్చించుకుం టున్నారు. నగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణం లోని హైదరాబాద్, మద్ది మడుగు, మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

గురువారం 11, జూలై 2024



# ఆకతాయిల వేధింపులు

**మాడుగులపల్లి, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 10:**

ఆకతాయిలా వేధింపులు తాకలేక మనస్థాపానికి గురైన యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కుక్కడం గ్రామపంచాయతీ తాజా మాజీ వార్డు సభ్యుడు కొత్త రామలింగం కూతురు కొత్త కళ్యాణి(18) ప్రవేట్ ఉద్యోగం చేస్తుంది. కుక్కడం గ్రామపంచాయతీ పరిధిలోని చింతలగూడెం గ్రామానికి చెందిన ఆరూరి శివ, కొమ్మనబోయిన మధు అనే ఇద్దరు యువకులు కళ్యాణిని గత కొంతకాలంగా మానసిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఆకతాయిలు ఈనెల 6న కళ్యాణికి ఫోన్ చేసి వాట్సప్, ఇంస్టాగ్రామ్, సోషల్ మీడియాలో నీ ఫోటోలు స్టేటస్ గా పోస్ట్ చేస్తామని వేధింపులకు గురిచేశారు. ఆకతాయిలా మానసిక వేధింపులు భరించలేక కొత్త కళ్యాణి కుక్కడంలోని తన నివాసంలో కలుపుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు పాల్పడిన కళ్యాణిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌కి తరలించగా పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం నల్గొండ సంకల్ప ఆసుపత్రికి తరలించడం జరిగింది. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కళ్యాణి ఈనెల 9న మృతి చెందింది. మృతురాలు తల్లిదండ్రుల కొత్త రజిత రామలింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాడుగులపల్లి ఎస్సై శోభన్ బాబు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం అంత్యక్రియల నిమిత్తం తల్లిదండ్రులకు అప్పగించారు.

**మృత్యురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**

బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ గ్రామ వార్డు సభ్యులు కూతురు కళ్యాణి ఆత్మహత్య చేస్తుందని స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పార్థివ దేహాన్ని సందర్శించి ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకొని తన మృతి పట్ల ప్రగడా సంతపాన్ని తెలిపి తల్లి తండ్రులను ఓదార్చారు. అనంతరం ఎందుకు ఆత్మహత్య చేసుకుందో లోతుగా దర్యాప్తు చేసి కారకులైన వారిని చట్ట పరంగా శిక్షించాలని పోలీస్ అధికారులను కోరారు. వెంట బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పాలుట్ల బాబయ్య, తాజా మాజీ సర్పంచ్ అల్లుబెల్లి గోవింద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పద్మ, మాజీ వైస్ ఎంపిపి పాదురీ గోవర్ధిని, బిఆర్ఎస్ నాయకులు రాబర్ట్, నకిరేకంటి శ్రీను, నంద్యాల వెంకన్న, నకిరేకంటి వేణు, గుడుగుంట్ల మారయ్య, నంద్యాల వెంకట్ రెడ్డి, లక్ష్మయ్య మృతురాలి కుటుంబ సభ్యులున్నారు.







# పేద ప్రజలకు ప్రజా సేవ సంతృప్తినిస్తుంది..



(మొదటిపేజీ తరువాయి..)

స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలి అన్నారు. ఎస్ఆర్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని కొనియాడారు. సేవ గుణాన్ని కలిగి ఉన్న శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండల వాస్తవ్యుడు కావడం అదృష్టమని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

**అనునిత్యం ప్రజాసేవలోనే ఉంటా...**

అనునిత్యం ప్రజా సేవలోనే ఉంటా అని ఎస్ఆర్ఆర్ సంస్థ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు బ్యాటరీ వాహనాలు ఇవ్వడానికి ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చిన ఆదాయం నుంచి 30 శాతం ప్రజా సేవ కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. పురాతనమైన దేవాలయాలను, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే పాఠశాలలను అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలకు ఎనలేని సహకారాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి అందిస్తున్నారని వ్యాఖ్యానించారు.



# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు..

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీశైలం ప్రధాన రహదారిపై వెళ్తున్న దారిలో మారుతి షోరూం కు ఎదురుగా నూతనంగా పెట్రోల్ బంకు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న భారీవేప వృక్షాలను పెట్రోల్ బంకుకు అడ్డం వస్తున్నారని గత నాలుగు రోజుల క్రితం నరికివేసి నేలమట్టం చేయడం జరిగింది.

**సంబంధిత అధికారుల పర్మిషన్తోనే వేప చెట్లను తొలగించాం..**

సంబంధిత ఆర్అండ్‌బి, అటవీ శాఖ వారు పర్మిషన్ ఇవ్వడంతో వేప చెట్లను తొలగించామని పెట్రోల్ బంకు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు మీకు ఎలాంటి నోటీసులు ఇచ్చారు తెలుపమని అడగగా.. వాటిని గోప్యంగా ఉంచడం వెనుక ఆంతర్యం ఏమిటని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. డబ్బులు ఇస్తే భారీ వృక్షాలనైన కూల్చేయెుచ్చా అని పట్టణ ప్రజలు అంటున్నారు. డబ్బున్నోడికి ఒక న్యాయం.... డబ్బు లేనోనికి ఒక న్యాయమా.... అంటూ పట్టణ ప్రజలు ఆరోపిస్తూ ప్రశ్నిస్తున్నారు. ఇలా భారీ వృక్షాలను తమ సొంత పనుల అవసరాల నిమిత్తం కోసం కాసులు ఇచ్చి తొలగించుకుంటూ పోతే చెట్లని మిగలకుండా పోతుందని ప్రజలంటున్నారు. పర్యావరణాన్ని కాపాడవలసిన సంబంధిత అధికారులే కాసులకు కక్కుర్తి పడి భారీ వృక్షాలను తొలగించుటకు పర్మిషన్లు ఎలా ఇచ్చారో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు.





# బీసీ రిజర్వేషన్లు 42శాతంకి పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

◆ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 10:**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి నాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడ ఆర్డీవో కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా గతంలో కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లను పెంచాలి అని తీర్మానం జరిగింది. ఎన్నికల ముగిసి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా బీసీల కు 42% రిజర్వేషన్లు పై నేటికీ స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వం పై పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కొన్ని పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నాయి తప్ప చిన్న చిన్న రాజకీయ పదవులకు కూడా దూరం చేస్తున్నాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచితే ఎంతోమంది బీసీలు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటిసి వార్డు కౌన్సిలర్లుగా ఎన్నికయ్యే అవకాశం ఉంది అని ఆయన అన్నారు.

బీసీలను చిన్న చిన్న పదవులలో కూడా చూసి జీర్ణించుకోలేక కొంతమంది బీసీలను అణచివేసే కుట్ర చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే మాత్రం బీసీ లందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వం పై పెద్ద ఎత్తున పోరాటం చేస్తానికి బీసీలందరం సిద్ధమవుతున్నామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ముందే బీసీలపై కొన్ని పార్టీలకు సవతి తల్లి ప్రేమ చూపిస్తూ బీసీల ఓట్లు దండుకున్న తరువాత బీసీలను గాలికి వదిలేసి కొన్ని రాజకీయ పార్టీలకు చెంపపెట్టుల త్వరలో బీసీల ఉద్యమం ఉంటుందని హెచ్చరించారు. ఎన్ని రోజులు అయినా బీసీలు మీ అగ్రవర్ణాల వెనకాలే చేతుల కట్టుకొని తిరగాలా ఓట్లు మావి సీట్లు మీవా ఇంకా ఎన్ని రోజులు అనగదొక్కి మాపై రాజకీయం చేస్తారు. బీసీలు తిరగబడితే తెలంగాణలో ఏ రాజకీయ పార్టీ మనుగడ ఉండదని హెచ్చరించారు. ఆర్లపూడి శ్రీను, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, నరేష్, గంగాధర్, హరి గౌడ్,నవీన్, ఉపేందర్ పాల్గొన్నారు.





## త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థినికి ఎమ్మెల్యే సన్మానం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 10:**

చిన్నతనం నుండి చదువును ఇష్టంగా ప్రేమిస్తూ, కష్టపడుతూ.. మంచి ర్యాంకుతో దూసుకుపోవడంతో పాటు త్రిబుల్ ఐటీలో సీటు సంపాదించుకోవడం పై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట పట్టణం సాయి నగర్‌కు చెందిన మనీషా ను అభినందించడం జరిగింది. విద్యార్థి ప్రతిభ పట్ల ఎమ్మెల్యే స్పందించి బుధవారం మనిషా కు రూ. 10000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. అదేవిధంగా నూతనంగా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైన తారపాటి శ్రీనివాసులు విద్యార్థి ప్రతిభాను చూసి భవిష్యత్తులో మరింత ముందుకు ఎదగాలనే ఉద్దేశంతో రూ. 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థిని తల్లిదండ్రులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 10:**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి అనిల్ ఎనిమిదో తరగతిలో నేషనల్ మిల్స్ కం మెరిట్స్ స్కాలర్షిప్ సెలెక్ట్ కావడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విద్యార్థిని అభినందించారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని స్థానిక బికె ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విద్యాశాఖ అధికారుల విస్తృత సమావే శంలో ఆ విద్యార్థి ప్రతిభ చూసి సన్మానించిన అనం తరం విద్యార్థికి ప్రైజ్ మనీ రూ. 5000 ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈవో గోవిందరాజు లు, ఎంఈఓ రామారావు, హెడ్మాస్టర్ గోపాల్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శోభారాణిని సత్కరించిన మేడ్చల్ మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

రాష్ట్రంలో మహిళలకు సముచిత స్థానాన్ని కల్పిస్తూ మహిళలను గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ సహాయం మంత్రి హోదాతో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ గా శోభారాణిని నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ఎన్నికైన శోభారాణిని మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి శాలువా తో ఘనంగా సన్మానించారు రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి అనునిత్యం కృషి చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు పాల్గొన్నారు.






## టిమ్స్ ఆస్పత్రి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

- పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రజలకి వైద్యం అందుబాటులో తీసుకొస్తాం: శ్రీగణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 10:**

బొల్లారంలోని టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేస్తామని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. బుధవారం నాడు ఇంజనీర్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ.. నాణ్యత పరంగా ఎలాంటి లోపాలు లేకుండా నిర్మాణం చేపట్టాలని ఇంజనీర్లకు సూచించారు. వీలైనంత తొందరగా ఆస్పత్రి నిర్మాణం ఎక్కడ చిన్నపాటి లోపం లేకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రికి సంబంధించిన ఎన్ని బ్లాకులు ఏ బ్లాక్ ఎక్కడ ఉంటాయని అడిగి తెలుసుకున్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుంది ప్రజల ఆరోగ్యం కోసం పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయిస్తుందాని అన్నారు. ఇప్పటివరకు సరైన సమయంలో పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని వచ్చే సంవత్సరం సెప్టెంబర్ వరకు హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు ఇంజనీర్లు తెలిపారు,మన కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని కార్పొరేటర్ స్థాయిలో నిర్మాణం చేపడుతుంది కార్పొరేటర్ స్థాయికి మించి వైద్యం అందించడానికి టిమ్స్ హాస్పిటల్ సనద్ధమవుతుంది. అదేవిధంగా ఈ టీమ్స్ ఆసుపత్రి ద్వారా చుట్టుపక్కల ఉన్న రెండు మూడు జిల్లాల పేద ప్రజలకు వైద్యం అందుతుంది చాలా సంతోషమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెయ్యి నుండి 1200 వందల పడుకలకు ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది. ప్రజలకు మరింత సదుపాయంగా ఉండే ఉద్దేశంతోనే ఆసుపత్రిని 1400 పడకలకు పెంచే విధంగా మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యేలాగా నా వంతు కృషి చేస్తానని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ ఇంజనీరులు, అధికారులు, కాంట్రాక్టర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.







# పాఠశాలల విద్యాభివృద్ధిపై నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం

- హాజరైన ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలు, జిహెచ్ఎంలు
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జులై 10:**

అచ్చంపేట నియోజకవర్గ పాఠశాల విద్యాభివృద్ధిపై నియోజకవర్గ స్థాయిలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరుకావడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా అధికారి గోవిందరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధికారులను ఉద్దేశించి సమీక్ష సమావేశంలో బుధవారం మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న పాఠశాలల విద్యాభివృద్ధిపై సుధీర్ఘంగా సంబంధించిన ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలతో మాట్లాడడం జరిగింది. నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలోలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలు, జిహెచ్ఎంలు, ఎస్ ఓ ,ఎంఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించి పాఠశాలలకు సంబంధించిన పలు సూచనలు సలహాలు అధికారులకు ఇవ్వడం జరిగింది. అచ్చంపేట నియో జకవర్గంలో ఉన్నటువంటి పాఠశాలలో విద్యాభివృద్ధి మరియు మౌలిక వసతులపై సమీక్షించడం జరిగింది. నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యాభివృద్ధికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ముందుకు వెళ్దామని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా అదనపు గదులు, టాయిలెట్లు, కొత్త బిల్డింగ్లకు సంబంధించినటు వంటి సమస్యలపై ఎప్పటికప్పుడు నివేదిస్తే వెంటనే ప్రభుత్వంతో చర్చించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లో ఉన్న ఆయా మండలాల కు సంబంధించిన ఎంఈఓ లు, హెచ్ఎంలు, ప్రధానోపాధ్యాయులు, జిహెచ్ఎంలు పాల్గొన్నారు.







# ఘనంగా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

అనునిత్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఆ మహనీయుడు అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ భావజాలాలు ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న ఏర్పుల లక్ష్మీనారాయణ జన్మదిన సందర్భంగా అంబేద్కర్ ప్రాంగణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ ని పలువురు నేతలు శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాచారం మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి, అంబేద్కర్ విగ్రహ కమిటీ అడ్వైజర్ గుంగూర్ అశోక్, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబల్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి రఘు, రాజు, ఎన్ఎస్యుఐ ప్రెసిడెంట్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి

**సిర్గాపూర్, జులై 08(పోకస్ న్యూస్):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్గామలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి. ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపిన సమాచారం ప్రకారం అంతర్గామ గ్రామానికి చెందిన తొంటోళ్ల సుభాష్ 30 సం" ఇంటినుండి బయటకు వెళ్లి రాత్రి అయిన తిరిగి రాకపోవడంతో కుటుంబికులు చుట్టుపక్కల, బంధుమిత్రులవద్ద వెతికిన కనిపించక పొగ తెల్లారి మృతుని అన్నా జైపాల్ గ్రామ శివారులో వెతుకగా తంబల మాడుగులో కరెంట్ షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపాడు. మృతుడు అప్పుడప్పుడు కరెంట్ షాక్ ఇచ్చి చేపలు పట్టేవాడని, ప్రమాదవాష్యత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోయాడని, తన కొడుకు మృతి పట్ల ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని మృతుడి తండ్రి తొంటోళ్ల రాములు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహిపాల్ రెడ్డి అన్నారు.

## బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను

# వెంటనే రద్దు చేయాలి




- సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్
- కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వో కు వినతి

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జూలై 10**

నియంతత్వ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్టులను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా మండల డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. వినతి తీసుకున్న వెంటనే స్పందించిన డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మార్క సంబయ్యతో కలిసి జమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటు పరం చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజల పైన అధిక భారం మోపుతూ ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ ను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్లను వేల వేయడాన్ని నిలుపుదల చేసి.. సింగోణికి నేరుగా నిధులు కేటాయించాలని.. అన్ని రంగాల కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని... కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని... 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, వివోఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలను అమలు చేయాలని అన్నారు. అంతేకాకుండా మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి.. జిపి కార్మికులకు వేతనాలను పెంచాలని... మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందిస్తున్నట్లుగా సమాన పనికి సమాన వేతనాన్ని అందించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులందరికీ హయ్యర్ పెన్షన్ చెల్లించాలని... కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి.. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు. గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ సైకిళ్లు అందజేస్తానని చెప్పి నేటికీ అందజేయలేదని... ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వమైన స్పందించి వెంటనే ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి మోటర్ సైకిల్ అందజేయాలని... నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు దాటుతున్నప్పటికీ కార్మిక శాఖ మంత్రిని నియమించకుండా జాప్యం చేయడం వల్ల కార్మికులకు నష్టం వాటిల్లుతుందని వెంటనే కార్మిక శాఖ మంత్రిని ఏర్పాటు నియమిస్తే కార్మికులకు న్యాయం జరిగే విధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డొనుక దర్గయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకన్న, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.